RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎటిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 02 సంచిక 461 సోమవారం 09 జూన్ 2025 పేజీలు:4 వెల 2/-


Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana

## దేశంలో కొవిడ్ కేసులు 6,000

**కేరళలో అత్యధికం**

**24 గంటల్లో ఆరుగురు మృతి**

**కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడి**



ఢిల్లీ జూన్ 08:
దేశంలో కరోనా కేసులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ప్రస్తుతం యాక్టివ్? కేసుల సంఖ్య 6000 మార్కును దాటింది. గత 48 గంటల్లోనే 769 కొత్త కేసులు నమోదయ్యాయి. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 65 మంది మరణించినట్లు ఆదివారం కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది.ఆరోగ్య శాఖ విడదల చేసిన తాజా డేటా ప్రకారం, కేరళలోనే అత్యధికంగా కొవిడ్ కేసులు నమోదవుతున్నాయి. ఆ తర్వాత గుజరాత్, బంగాల్, దిల్లీలో కేసులు ఎక్కువగా ఉన్నాయి.



## చేప మందుకు పోటెత్తిన జనం

**గుండెపోటుతో వృద్ధుడు మృతి**

**నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్**

**70 సీసీ కెమెరాలతో నిరంతర నిఘా**

2

# ఫ్లాట్లు వేలం



## ఈనెల 20వ తేదీన నోటిఫికేషన్

### రాష్ట్రంలో రాజీవ్ స్వగృహ హౌసింగ్ బోర్డు ఫ్లాట్లు, స్థలాల విక్రయంపై ప్రభుత్వం ఫోకస్?

### వనరుల సమీకరణకు మంత్రి వర్గ ఉపసంఘం ఆమోదం

### 20న నోటిఫికేషన్ విడుదలకు నిర్ణయం

> రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో పలు జిల్లాల్లోని 11 ప్రాంతాల్లో ఇప్పటికే పూర్తయింది. పాక్షికంగా పూర్తయిన అపార్ట్‌మెంట్ల ఫ్లాట్లతో పాటు, ఓపెన్ ప్లాట్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో నాలుగు ప్రాంతాల్లోని ఓపెన్ ప్లాట్లు, ఖాళీ స్థలాలు బహిరంగ వేలం ద్వారా అమ్మనున్నారు. ఎటువంటి వివాదాలు లేని భూములు, మంచి అందుబాటులో ఉండే సరసమైన ధరలతో నిర్మించిన అపార్ట్‌మెంట్లు, ఫ్లాట్లు కొనుగోలు చేసుకునేందుకు ఆసక్తి ఉన్నవారు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని గృహ నిర్మాణ సంస్థ కమిషనర్ గౌతం విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్
రాష్ట్రంలో రాజీవ్ స్వగృహ – హౌసింగ్ బోర్డు ఫ్లాట్లు, స్థలాలు విక్రయంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి అవసరమైన నిధుల సమీకరణలో భాగంగా పలు ప్రాంతాల్లో ఉన్న ఖాళీ స్థలాలు, ఫ్లాట్లు బహిరంగ వేలం వేయాలని హౌసింగ్ బోర్డు, రాజీవ్ స్వగృహ సంస్థలు నిర్ణయించాయి. ఇందుకు సంబంధించి గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్, హౌసింగ్ బోర్డు కమిషనర్ వీపీ గౌతం సిద్ధం చేసిన ప్రతిపాదనలకు వనరుల సమీకరణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం ఆమోదించింది. ఈనెల 20వ తేదీ నాటికి ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేయాలని, అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో పలు జిల్లాల్లోని 11 ప్రాంతాల్లో ఇప్పటికే పూర్తయింది. పాక్షికంగా పూర్తయిన అపార్ట్‌మెంట్ల ఫ్లాట్లతో పాటు, ఓపెన్ ప్లాట్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో నాలుగు ప్రాంతాల్లోని

మిగతా 2లో

## మాగంటి ఇక లేరు



**గుండెపోటుతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి**

**ప్రభుత్వ లాంఛనాలతో మహాప్రస్థానంలో అంత్యక్రియలు**

**నివాళులర్పించిన ప్రముఖులు, బీఆర్ఎస్ నేతలు**

**కన్నీటిపర్యంతమైన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్**

**అంత్యక్రియల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేత కేటీఆర్**

2



## 2026లో తమిళనాడు, బెంగాల్‌లో ఎన్డీఏ ప్రభుత్వాలు

**అన్నా డీఎంకేతో కలిసి ప్రభుత్వ ఏర్పాటు**

**బెంగాల్‌లోనూ గెలవబోయేది ఎన్‌డీఏ కూటమే**

**కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కీలక వ్యాఖ్యలు**

మదురై:
తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో 2026లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కీలక వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఎన్నికల్లో ఆ రెండు రాష్ట్రాల్లోనూ ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం రోజు తమిళనాడులోని మదురైలో అమిత్‌షా పర్యటించారు. రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి బీజేపీ ఆఫీస్ బేరర్లతో ఏర్పాటు చేసిన 'కార్యకర్త సమ్మేళన్'లో ఆయన ప్రసంగించారు. మధురైను మార్పునకు ప్రతీకగా నిలిచే నగరంగా అమిత్‌షా అభివర్ణించారు. తమిళనాడులోని అధికార పీఠం నుంచి డీఎంకేను గద్దె దించడానికి

మిగతా 2లో

## 12 దేశాలకు అమెరికాలో 'నో ఎంట్రీ'



**ట్రంప్ నయా రూల్ షురూ!**

**కొత్త రూల్స్ నేటి నుంచే అమలు**

అమెరికాలోకి 12 దేశాల పౌరులు ప్రవేశించకుండా నిషేధం విధిస్తూ ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జారీ చేసిన ఉత్తర్వులు సోమవారం నుంచి అమల్లోకి రానున్నాయి. విదేశీ ఉగ్రవాదుల నుంచి అమెరికాను రక్షించడానికే ఈ నిషేధం విధించినట్లు ఇంతకు ముందు ట్రంప్ తెలిపారు. ఈ దేశాలు వీసా భద్రతపై సహకరించడంలో విఫలమవడం, ప్రయాణికుల గుర్తింపులను ధృవీకరించలేకపోవడం, నేర చరిత్రల రికార్డులను తగినంతగా ఉంచకపోవడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు.

2

# మంత్రివర్గ విస్తరణ..

### ముగ్గురు కొత్త మంత్రుల ప్రమాణం

### శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

### నేడే, రేపో శాఖల కేటాయింపు

### ఎవరికీ కేటాయించని శాఖలు ఇచ్చే చాన్స్

### ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ప్రాతినిధ్యం



2

హైదరాబాద్:
తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ జరిగింది. కొత్తగా ముగ్గురు మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. ఆదివారం మధ్యాహ్నం రాజ్‌భవన్‌లో వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలతో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ప్రమాణస్వీకారం చేసిన ముగ్గురు మంత్రులకు సిఎం రేవంత్ శుభాకాంక్షలు తెలిపారు. నేడో, రేపో ముగ్గురు మంత్రులకు శాఖలు కేటాయించే అవకాశం ఉంది.

# ఇసుక దోపిడీ !

### ఇసుక అక్రమ రవాణా ఆగేనా నిర్విరామంగా ఇసుక దోపిడీ

### గోదావరి, కిన్నెరసాని వాగును తోడేస్తున్నారు

### వేలా..పాలా లేకుండా అక్రమ రవాణా

### కన్నెత్తి చూడని మైనింగ్,రెవెన్యూ అధికారులు

**ఖమ్మం, జూన్ 8,**
అనుమతుల్లేకుండా ఒకరు.. అనుమతుల పే రుతో మరికొందరు పట్టపగలే సహజవనరులను దోచుకుంటున్నారు. భద్రాద్రి కొత్తగూ డెం జిల్లా బూర్గంపాడు మండలంలో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తుండతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. బూర్గంపాడు మండలంలో ప్రవహించే గో దావరి,కిన్నెరసాని వాగు నుంచి నిర్విరామంగా ఇసుక దోపిడీ జరుగుతోంది.ఈ గోదావరి, కిన్నెరసాని వాగుల నుంచి మండలంలోని పలు ప్రాంతాలకు

మిగతా 2లో



### దేశాలకు అమెరికాలో 'నో ఎంట్రీ'-

అమెరికా: అమెరికాలోకి 12 దేశాల పౌరులు ప్రవేశించకుండా నిషేధం విధిస్తూ ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జారీ చేసిన ఉత్తర్వులు సోమవారం నుంచి అమల్లోకి రానున్నాయి. విదేశీ ఉగ్రవాదుల నుంచి అమెరికాను రక్షించడానికే ఈ నిషేధం విధించినట్టు ఇంతకు ముందు ట్రంప్ తెలిపారు. ఈ దేశాలు వీసా భద్రతపై సహకరించడంలో విఫలమవడం, ప్రయాణికుల గుర్తింపులను ధృవీకరించలేకపోవడం, నేర చరిత్రల రికార్డులను తగినంతగా ఉంచకపోవడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు.నిషేధాజ్ఞల తర్వాత అఫ్గానిస్థాన్, మయన్మార్, చాద్, రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఈక్వటోరియల్ గినియా, ఎరిత్రియా, హైతీ, ఇరాన్, లిబియా, సోమాలియా, సూడాన్, యెమెన్ దేశాల పౌరులు అమెరికాలోని ప్రవేశించే అవకాశం లేదని అధికారులు తెలిపారు. మరోవైపు బురుండీ, క్యూబా, లావోస్, సియెర్రా లియోన్, టోగో, తుర్క్మెనిస్థాన్, వెనెజువెలా నుంచి వచ్చే సందర్శకులపై ఆంక్షలను మరింత పెంచుతున్నట్లు ఇప్పటికే ట్రంప్ ప్రకటించారు. ఈ ఏడు దేశాల పౌరుల ప్రవేశంపై పాక్షికంగా ప్రభావం పడనుంది. కొలరాడోలోని బౌల్డర్ కౌంటీలో ఇటీవల యూదులపై ఈజిప్టుకు చెందిన ఓ వ్యక్తి సీసా బాంబులతో దాడి చేసిన తర్వాత 12 దేశాల పౌరులపై ట్రంప్ నిషేధం విధించారు. సరైన పత్రాలు లేని విదేశీ పౌరులు అమెరికాలో ఉండటం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు.

### దేశంలో కొవిడ్ కేసులు సంఖ్య 6,000-

ఢిల్లీ: దేశంలో కరోనా కేసులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ప్రస్తుతం యాక్టివ్? కేసుల సంఖ్య 6000 మార్కును దాటింది. గత 48 గంటల్లోనే 769 కొత్త కేసులు నమోదయ్యాయి. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 65 మంది మరణించినట్లు ఆదివారం కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది.ఆరోగ్య శాఖ విడదల చేసిన తాజా డేటా ప్రకారం, కేరళలోనే అత్యధికంగా కొవిడ్ కేసులు నమోదవుతున్నాయి. ఆ తర్వాత గుజరాత్, బంగాల్, దిల్లీలో కేసులు ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా యాక్టివ్ కొవిడ్ కేసుల సంఖ్య 6,133లకు చేరింది. గత 24 గంటల్లోనే కొవిడ్ కారణంగా ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య శాఖ సూచించింది. ప్రస్తుతం కేరళలో అత్యధికంగా 1950, గుజరాత్ 822, బంగాల్ 693, దిల్లీ 686, మహారాష్ట్ర 595 కేసులు నమోదయ్యాయి. ఇక ఆంధ్రప్రదేశ్?లో 81, తెలంగాణలో 10 కొవిడ్ కేసులు నమోదయ్యాయి.కొవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలోనే అన్ని రాష్ట్రాల్లో వైద్య సౌకర్యాల తనిఖీ కోసం మాక్ డ్రిల్‌నిర్వహించాలని అన్ని రాష్ట్రాలకు సూచించినట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. అంతేకాకుండా ఆక్సిజన్, ఐసోలేషన్ వార్డులు, వెంటిలేటర్లు, అత్యవసర వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించింది.ప్రస్తుతం ఉన్న పరిస్థితులపై అంచనా వేసేందుకు జూన్ 2,3 తేదీల్లో హెల్త్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సునీతా శర్మ అధ్యక్షతన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కొవిడ్ కేసులు పెరుగుతున్న కారణంగా పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని చర్యలను తీసుకుంటున్నమని డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ డాక్టర్ సునీత శర్మ పేర్కొన్నారు. విపత్తు నిర్వహణ సెల్, అత్యవసర నిర్వహణ ప్రతిస్పందన సెల్, నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ , ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ , ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ , దిల్లోలోని కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రులు, అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆ సమయంలో పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని చర్యలను తీసుకుంటున్నమని వారు పేర్కొన్నారు.

### చేప మంఉదకు పోటెత్తిన జనం

హైదరాబాద్: ఏటా మృగశిర కార్తె రోజు ప్రారంభించే చేపప్రసాదం పంపిణీ కార్యక్రమం హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి పొన్నం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బత్తిని కుటుంబం అస్తమా రోగులకు చేప ప్రసాదాన్ని అందించింది. దాదాపు 170 ఏండ్లకు పైబడి నిస్వార్థంగా చేపప్రసాదాన్ని పంపిణీ చేస్తున్న బత్తిని కుటుంబాన్ని పద్మశ్రీ అవార్డుకు సిఫారసు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. చేపప్రసాదాన్ని తీసుకుంటే అస్తమా తగ్గిపోతుందని తరతరాలుగా ప్రజల ప్రగాఢ విశ్వాసం. అందులో భాగంగానే ఏటా మృగశిర కార్తె రోజున హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో బత్తిని సోదరులు ఈ చేప ప్రసాదాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి పొన్నం, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్ హాజరై ప్రారంభించారు. ప్రజల విశ్వాసాన్ని గౌరవిస్తూ ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేసినట్లు మంత్రి తెలిపారు. చేప ప్రసాదం కోసం వచ్చిన వారికోసం 42 క్యూలైన్లు ఏర్పాట్లు చేశారు. 13 కౌంటర్ల ద్వారా 2 రోజుల పాటు బత్తిని కుటుంబం చేపమందు పంపిణీ చేయనుంది. దేశ నలుమూలల నుంచి ప్రజలు వస్తారన్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు కల్పించారు. 70 సీసీ కెమెరాలతో నిరంతర నిఘాను అధికారులు ఏర్పాటు చేశారు. చేపప్రసాదం పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం లక్ష చేపపిల్లలను సిద్ధం చేసింది. ప్రజల రావడానికి అనుకూలంగా రవాణా సౌకర్యాలను కల్పించింది.

చేప ప్రసాద పంపిణీలో అపశృతి : గతంలో తనకు అస్తమా ఉండేదని చేపప్రసాదాన్ని తీసుకోవడం వల్ల ఆ సమస్యకు స్వస్తి పలికానని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బత్తిని కుటుంబం చేపప్రసాదాన్ని అందించింది. నిస్వార్థంగా బత్తిని కుటుంబం చేస్తున్న సేవకు పద్మశ్రీ గుర్తింపునకు సైతం రాష్ట్ర ప్రభుత్వం తరఫున సిఫారసు చేస్తామని మంత్రి పొన్నం అన్నారు. చేప ప్రసాదం పంపిణీలో అపశ్రుతి చోటు చేసుకుంది. ప్రసాదం తీసుకునేందుకు క్యూలైన్‌లో నిలబడిన మెదక్ జిల్లాకు చెందిన ఓ వృద్ధుడు గుండెపోటుతో మృతి చెందాడు.

## ఇసుక దోపిడీ !

ట్రాక్టర్ల ద్వారా ఇసుకను పెద్ద ఎత్తున అక్రమంగా తరలిస్తున్నారు. కొన్ని రోజులుగా ఇసుక దందా మూ డు 'పువ్వులు.. ఆరు కాయలు'గా సాగుతోం ది.అధికార పార్టీకి చెందిన నాయకులే యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా మొదలు పెట్టారనే ఆరోపణలు ఉన్నాయి. గోదావరి, కిన్నెరసాని వాగు నుంచి పెద్ద ఎత్తున ఇసుక అక్రమంగా రవాణా జరుగుతున్నా అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తోంది.మండలానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, మండల,గ్రామ స్థాయిలోని కొంత మంది కాంగ్రెస్ పార్టీ నేతలు కూడా ఇసుక రవాణాలో భాగస్వాములవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బూ ర్గంపాడు మండలంలో ఇసుక అక్ర మ రవాణాను ప్రశ్నించిన వారిపై అధికార పార్టీ నాయకుల నుంచి బెదిరింపులు వస్తున్నట్లు సమాచారం. పర్మిషన్ లేకున్నా ఇసుక ను తరలిస్తున్నారని ప్రశ్నిస్తే, అధికారుల అం డదండలు ఉన్నాయని, ఇష్టం ఉన్నచోట చెప్పుకోండి అంటూ ఎదురు దాడికి దిగుతు న్న సందర్భాలు ఉన్నాయని ఆయా గ్రామా ల ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇంత జరుగుతున్నా మైనింగ్,రెవెన్యూ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడలేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. పట్టపగలే అతివే గంతో ట్రాక్టర్లు రోడ్లపై ప్రయాణిస్తుంటే ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భ యాందోళనకు గురవుతున్నారు. ఇసుక దం దాకు అధికారులు సహకరిస్తున్నారని ప్రజలు బాహటంగానే చర్చించుకుంటున్నారు.బూర్గంపాడు మండలంలోని కిన్నెరసాని వాగు ఆనుకుని ప్రవహించే ఉప్పసాక,పినపాక పట్టి నగర్, బుడ్డగూడెం,సోంపల్లి, గోదావరి పరీవాహక ప్రాంతాలైనా ఇరవెండి,సారపాక, తాళ్ళగొమ్మూరు, రెడ్డిపాలెం గొమ్ము రు గ్రామాల నుంచి కూడా పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది.పోలీసులు,అధికారులు ఎవరైనా అడిగితే తెచ్చుకున్న అనుమతులు చూపుతున్నారు. అనుమతులు పొందిన ట్రాక్టర్ల ద్వారా ఇసుకను ఉదయం 9:30 గంటల నుంచి సా యంత్రం 5:30 గంటల వరకే రవాణా చేయాల్సి ఉంది. కానీ ఉదయం 7 గంటల నుంచే రవాణా మొదలవుతోంది. ఎన్ని ట్రాక్టర్లు తీసుకెళ్తున్నారు? ఎక్కడికి చేరవేస్తున్నారన్న దీనిపై అధికారుల నిఘా కరవైంది.దీంతో అక్రమార్కులకు అడ్డు లేకుండా పోయింది. అనుమతుల పేరుతో టిప్పర్లలో ఇసుక రవాణా ఒక ఎత్తయితే.. ఎలాంటి అనుమతులు లేకుండానే వాగుల్లో ట్రాక్టర్లతో ఇసుక తరలించడం మరో ఎత్తు. రాత్రి వేళల్లో ట్రాక్టర్లతో ఇసుక రవాణా చేస్తున్నారు.ఎవరైనా అక్రమ రవాణాపై ఫిర్యాదు చేసిన అధికారులు, పోలీసులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక రవాణాపై నిఘా పెంచాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.మండలంలో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ శిరీష అన్నారు. పలు అభివృద్ధి పనుల నిమిత్తం ఇసుక కూపన్లు మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు.వాగుల నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలతో పాటు కేసులు నమోదు చేస్తామన్నారు.

## ఫ్లాట్ల వేలం !

ఓపెన్ ప్లాట్లు, ఖాళీ స్థలాలు బహిరంగ వేలం ద్వారా అమ్మనున్నారు. ఎటువంటి వివాదాలు లేని భూములు, మంచి అందుబాటులో ఉండే సరసమైన ధరలతో నిర్మించిన అపార్ట్‌మెంట్లు, ఫ్లాట్లు కొనుగోలు చేసుకునేందుకు ఆసక్తి ఉన్నవారు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని గృహ నిర్మాణ సంస్థ కమిషనర్ గౌతం విజ్ఞప్తి చేశారు.ఈ విక్రయాల ద్వారా వచ్చిన ఆదాయంతో ఓఆర్ఆర్ పరిసరాలు, ఇతర జిల్లాల్లోనూ సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండేలా హౌసింగ్ పథకాలు చేపట్టాలని భావిస్తున్నారు. వీటిని బహిరంగ వేలం ద్వారా విక్రయించేందుకు అదికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రాజీవ్ స్వగృహకు సంబంధించినంత వరకు గాజులరామారం, పోచారం, ఖమ్మం పోలేపల్లి ప్రాంతాల్లో అసంపూర్తిగా ఉన్న టవర్లలో, ఒక్కో దానిలో సుమారు 100 నుంచి 150 వరకు ఫ్లాట్లు ఉన్న టవర్ యూనిట్ ఏక మొత్తంగా విక్రయించనున్నారు.

## మణిపుర్‌లో మళ్లీ అల్లర్లు

అంతర్జాలంపై నిషేధం విధించింది.మైతేయి నాయకుడు అరంబాయి టెంగోల్ అరెస్ట్ తర్వాత వెల్లువెత్తిన నిరసనలతో మణిపూర్‌లో పరిస్థితి ఉద్రిక్తంగానే ఉంది. దీంతో ఇంటర్నెట్ బ్యాన్‌తో పాటు ఇంఫాల్ పశ్చిమ, ఇంఫాల్ తూర్పు, తౌబల్, బిష్ణుపూర్, కాక్‌చింగ్ జిల్లాల్లో భారీగా భద్రతా బలగాలను మోహరించారు. నిరసనకారులు రోడ్లపైకి వచ్చి టైర్లు, పాత ఫర్నిచర్ తగలబెట్టారు. తమ నేతను విడదల చేయాలని డిమాండ్ చేశారు. శనివారం రాత్రి పలు చోట్ల మైతేయి మద్దతుదారులు, భద్రతా బలగాలతో ఘర్షణకు దిగారు. ఇంఫాల్ తూర్పు జిల్లాలోని ఖురై లామ్‌లాంగ్‌లో ఒక బస్సుకు నిప్పుపెట్టారు. రాజ్‌భవన్ సహా కీలక ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో భద్రతా బలగాలు పహారా కాస్తున్నాయి. ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నాయి.కాగా, ఇప్పటికే మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించారు. జాతుల ఘర్షణల నేపథ్యంలో ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ ఇటీవల రాజీనామా చేయడంతో కేంద్ర హోంశాఖ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. మణిపూర్ ప్రభుత్వ అధికారాలన్నింటినీ అక్కడి గవర్నర్‌కు దఖలుపరుస్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉత్తర్వులు ఇచ్చారని నోటిఫికేషన్ విడుదల చేసింది. శాసనసభను సుప్తచేతనావస్థలో ఉంచినట్లు వివరించింది.

బీరెన్‌సింగ్ రాజీనామా అనంతరం ఇటీవలే ప్రభుత్వ ఏర్పాటు చేసేందుకు బీజేపీ ప్రయత్నాలు ప్రారంభించింది. కొత్త సర్కార్‌ను ఏర్పాటుకు 44 మంది ఎమ్మెల్యేలు సిద్ధంగా ఉన్నట్లు గవర్నర్?కు చెప్పారు బీజేపీ నేతలు. రాజ్‌భవన్‌లో గవర్నర్ అజయ్ కుమార్ భల్లాను తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో కలిసిన తర్వాత మాట్లాడిన బీజేపీ నేత రాధేశ్యామ్, తుది నిర్ణయం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు.

ప్రస్తుతం మణిపుర్ శాసనసభ పదవీకాలం 2027 వరకు ఉంది. అసెంబ్లీలో 60 మంది సభ్యులు ఉండగా, అందులో ఒక స్థానం ఖాళీగా ఉంది. బీజేపీ నేతృత్వంలోని కూటమిలో 44 మంది ఎమ్మెల్యేలు ఉండగా, వారిలో 37 మంది బీజేపీకి చెందినవారు ఉన్నారు. మరోవైపు, మే 2023లో జరిగిన రెండు వర్గాల మధ్య జరిగిన హింసలో 260 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, వేలాది మంది నిరాశ్రయులయ్యారు.

# 2026లో తమిళనాడు, బెంగాల్‌లో ఎన్డీఏ ప్రభుత్వాలు

బీజేపీ 'కార్యకర్త సమ్మేళన్'తో నాంది పడుతుందని ఆయన వ్యాఖ్యానించారు. 2026లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ – అన్నా డీఎంకే కలిసి ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని తమిళనాడులో ఏర్పాటు చేస్తాయని కేంద్ర హోంమంత్రి విశ్వాసం వెలిబుచ్చారు. డీఎంకే సర్కారు పాలనలో 100 శాతం ఫెయిలైందని, దాన్ని ప్రజలు ఓడించడం ఖాయమన్నారు. 2026లో పశ్చిమ బెంగాల్‌లోనూ ఎన్‌డీఏ సర్కారే ఏర్పడుతుందని అమిత్‌షా అన్నారు."తమిళనాడు స్టేట్ మార్కెటింగ్ కార్పొరేషన్ (టాస్మాక్)లో భారీ స్కాం జరిగింది. కనీసం ఈ స్కాం విలువతో సమానమైన నిధులనైనా ఖర్చు చేసి రాష్ట్రంలోని ప్రతీ ప్రభుత్వ పాఠశాలలో 2 క్లాస్‌రూంలను నిర్మించి ఉండాల్సింది" అని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా విమర్శించారు. డీఎంకే అవినీతిమయ పాలన వల్ల రాష్ట్రంలోని పేదలు, మహిళలు, పిల్లల జీవితాలు ప్రతికూలంగా ప్రభావితం అయ్యాయన్నారు. స్టాలిన్ సర్కారును గద్దె దింపి తీరుతామనే ప్రతిజ్ఞను తీసుకోవాలని రాష్ట్ర బీజేపీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. 2021 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఎన్నింటిని నెరవేర్చారో చెప్పాలని సీఎం స్టాలిన్‌ను అమిత్‌షా ప్రశ్నించారు. గత పదేళ్లలో తమిళనాడుకు కేంద్ర సర్కారు రూ.6.80 లక్షల కోట్లు ఇచ్చినప్పటికీ, రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందని సీఎం స్టాలిన్ అడుగుతుండటం విడ్డూరంగా ఉందన్నారు.

### మాగంటి ఇక లేరు

హైదరాబాద్: గుండెపోటుతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ కన్నుమూసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య ముగిశాయి. జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంతిమ సంస్కారాల్ని నిర్వహించారు. తుది వీడ్కోలుకు తరలివచ్చిన వివిధ పార్టీల నేతలు, బీఆర్ఎస్ కార్యకర్తలు నివాళులర్పించారు. ఎర్రవల్లి నుంచి మాదాపూర్‌లోని గోపినాథ్ నివాసానికి వచ్చిన బీఆర్ఎస్? అధినేత కేసీఆర్? మాగంటి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గోపినాథ్ భౌతికకాయాన్ని చూసి కన్నీరు పెట్టుకున్నారు. అక్కడే ఉన్న గోపినాథ్ కుమారుడిని దగ్గరకు తీసుకుని ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. గోపినాథ్ అకాల మరణం తీవ్రంగా కలిచివేసిందన్న బీఆర్ఎస్? కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మాగంటి మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. మాగంటి మృతి పట్ల బీఆర్ఎస్? కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు సంతాపం తెలిపారు. ఏపీ మంత్రి నారా లోకేశ్, ఆయన సతీమణి బ్రాహ్మణి సహా ఎమ్మెల్యేలు, నేతలు, కార్యకర్తలు మాగంటికి నివాళులర్పించారు. మధ్యాహ్నం 2 గంటల తర్వాత అంతిమయాత్రగా తీసుకొచ్చిన మాగంటి భౌతిక కాయానికి రాయదుర్గంలోని మహాప్రస్థానంలో అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. మాగంటి గోపీనాథ్ అంత్యక్రియలో పాల్గొన్న కేటీఆర్, హరీశ్‌రావు పాడె మోశారు. శాస్త్రోక్తంగా నిర్వహించిన అంతిమ సంస్కారాల్లో తండ్రి చితికి కుమారుడు వాత్సల్య నిప్పటించారు. కుటుంబసభ్యులు, బంధువులు, పార్టీ నేతలు, కార్యకర్తల అశ్రునయనాల మధ్య మాగంటికి తుది వీడ్కోలు పలికారు

ఈనెల 5న గుండెపోటుతో గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చేరిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ తుదిశ్వాస విడిచారు. గుండెపోటుతో ఉదయం 5.45 నిమిషాలకు కన్నుమూశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి మూడుసార్లు గెలుపొందిన గోపీనాథ్ మరణ వార్తతో మాదాపూర్‌లోని స్వగృహానికి వచ్చిన ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు, కార్యకర్తలు గోపినాథ్ పార్థివ దేహానికి నివాళులర్పించారు.

# నా స్కూల్ బీజేపీ, కాలేజీ టీడీపీలో, కాంగ్రెస్‌లో ఉద్యోగం


కాలేజీ చదువు టీడీపీలో ఉద్యోగం రాహుల్ గాంధీ వద్ద చేస్తున్నా అని ఇటీవల ప్రధానికి చెప్పాను' అని రేవంత్ వివరించారు. తనకు ఉన్న సన్నిహిత సంబంధాలను ఎప్పుడు దాచుకోలేదన్నారు. మంత్రివర్గ విస్తరణ ఉన్నప్పటికీ ఆ కార్యక్రమం అవ్వగానే దత్తాత్రేయ కోసం ఇక్కడికి వచ్చానన్నారు. ఆయన అజాత శత్రువు అని కొనియాడారు.జాతీయ రాజకీయాల్లో వాజ్‌పేయికి ఉన్న గౌరవం రాష్ట్రస్థాయిలో దత్తాత్రేయకు ఉందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమం తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి అని అభివర్ణించారు. ఆయన శైలి, విధానాల నుంచి కొత్తగా రాజకీయాల్లోకి వచ్చే వారు నేర్చుకోవాలని సూచించారు. జంటనగరాల్లో కష్టం వస్తే ప్రజలకు గుర్తుకు వచ్చే నాయకులు పీజేఆర్, దత్తాత్రేయ అని రేవంత్ రెడ్డి అన్నారు. తిరుపతి దర్శనాలు, రైల్వే రిజర్వేషన్ కోసం తమకు సిఫార్సు లేఖలు ఇచ్చేవారన్నారు. తమ నిర్ణయాల్లో వారి స్ఫూర్తి ఉంటుందని అన్నారు.

మంత్రివర్గ సమావేశం ఇక్కడే పెట్టుకోవచ్చు : పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పలు రాష్ట్రాలకు చెందిన గవర్నర్లు, తెలంగాణ మంత్రులు పాల్గొన్నారు. దీంతో కార్యక్రమానికి హాజరైన అతిథులను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఛలోక్తి విసిరారు. ఈ వేదిక గవర్నర్‌ల పరేడ్‌లా ఉందన్నారు. కాంగ్రెస్‌లో ఉన్న మంత్రివర్గం మొత్తం ఈ వేదికపైనే ఉందని, తాను మంత్రివర్గ సమావేశం ఇక్కడే పెట్టుకోవచ్చని సీఎం సరదాగా వ్యాఖ్యానించారు

# ఆర్కే చాయి మామ టీ టైం ప్రారంభించిన

# కత్తి కార్తిక గౌడ్

మనప్రజాప్రతినిధి//దుబ్బాక, జూన్ 09:దుబ్బాక మండలం చికోడ్ గ్రామంలో నూతనంగా ప్రారంభమైన టీ టైం(ఆర్కే చాయి మామ) షాప్ కు విచ్చేసి వారికి అభినందనలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ ఈ కార్యక్రమంలో కమ్మరపల్లి తాజా మాజీ సర్పంచ్ నరేష్, సంఘం ప్రభాకర్, చింతలింగం, ఇనుప భీమరాజు, రాజు ,మహిపాల్ రెడ్డి,స్వామి,దేవరాజు,మహేందర్ గౌడ్, సాయ గౌడ్, దుబ్బ రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# నేత్రదానం



సత్తుపల్లి//మన ప్రజాప్రతినిధి న్యూస్ జూన్ 08: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వనమారెడ్డి చెంచు రెడ్డి సతీమణి భారతి ఇటీవల మృతిచెందగా వారి నేత్రాలను లయన్స్ క్లబ్ సత్తుపల్లి ద్వారా ఖమ్మం నేత్రనిధికి దానం చేసారు.ఈ సందర్భంగా ది.08-06-2025,ఆదివారం సత్తుపల్లిలో జరిగిన భారతి సంతాప కార్యక్రమంలో టి.ఎస్.జి.ఆర్.ఇ.ఎఖమ్మం జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య,రాష్ట్ర కార్యదర్శి పి.శరత్ బాబు పాల్గొని నివాళి ఘటించారు.నేత్రదానం చేయడం ద్వారా భారతి మరో ఇద్దరికి కంటి చూపు ప్రసాదించి తన జీవితాన్ని సార్ధకం చేసుకున్నారని అన్నారు.మన సంఘం ద్వారా నేత్రదానం,అవయవ దానాలను చేసే దాతలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.ఈ సంతాప కార్యక్రమంలో టి.ఎస్.జి.ఆర్.ఇ.ఎ సత్తుపల్లి యూనిట్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కేశవరెడ్డి, బద్రుద్దీన్,సంఘ నాయకులు రామిశెట్టి సుబ్బారావు,డి.కృష్ణయ్య, ప్రకాశరావు,మురళి, బోడేపూడి బాబు,దాసరి వెంకట్రామిరెడ్డి, పూర్ణచంద్రరావు, మధుసూదన రాజు తదితరాలు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న

## ఆటో యూనియన్ సభ్యులు



హుజూర్ నగర్(మనప్రజాప్రతినిధి) జూన్ 09: సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో 14వ వార్డు తిలక్ నగర్ కు చెందిన గొర్రె వీరబాబు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మఠంపల్లి ఆటో యూనియన్ అనారోగ్యంతో మృతిచెందిన గొర్రె వీరబాబు చిత్రపటానికి పూలమాల లేసి కుటుంబానికి/ భార్య వీర కుమారికి తమ వంతు సహాయంగా 5000 రూపాయలు రాజీవ్ గాంధీ ఆటో యూనియన్ అధ్యక్షుడు హుస్సేన్ అధ్యక్షతన మఠంపల్లి ఆటో యూనియన్ వారు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.. ఈ సందర్భంగా హుజూర్ నగర్ రాజీవ్ గాంధీ ఆటో యూనియన్ అధ్యక్షులు షేక్ హుస్సేన్ మరియు మఠంపల్లి ఆటో యూనియన్ టీ జోష్ మాట్లాడుతూ గొర్రె వీరబాబు అనారోగ్యం కారణంగా ప్రైవేట్ హాస్పటల్ చేర్పించిన సమయంలో 5 లక్షల రూపాయల వరకు ఖర్చుచేసిన ఫలితం లేకుండా పోయిందని, ప్రభుత్వం కూడా స్పందించి ఆటో యూనియన్ కార్మికులకు హెల్త్ కార్డు లాంటివి ఇస్తే కొంతవరకు కార్మికులకు మేలు చేసినట్లు అవుతుందని అన్నారు. అదేవిధంగా మఠంపల్లి ఆటో యూనియన్ వారు 5000 రూపాయలు మొత్తాన్ని ఆటో కార్మికుల సమక్షంలో వారి కుటుంబానికి అందించడం జరిగింది లిఈ కార్యక్రమాల్లో డిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు గొర్రె నరసింహారావు గొర్రె నాగరాజ్ మరియు మఠంపల్లి ఆటో యూనియన్ అధ్యక్షుడు టి జోష్ ప్రధాన కార్యదర్శి బాలస్వామి సహాయ కార్యదర్శి ఎస్కే హుస్సేన్ పాలెం కోశాధికారి హుస్సేన్ పాలెం గౌరవ అధ్యక్షుడు రామయ్య గుల్లపల్లి గోపి సలహాదారుడు విజయ్ తదితరులు పాల్గొన్నారు

# పరిశుభ్రత కార్యక్రమం



మనప్రజాప్రతినిధి//సిద్దిపేటజిల్లా, జూన్09 :జైశ్రీరామ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పరిశుభ్రత కార్యక్రమం.స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల గ్రౌండ్ ఆవరణలో పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది ఇందులో భాగంగా గ్రౌండ్ లోని ప్లాస్టిక్ పదార్థాలను, మరియు చెత్తను తొలగించడం జరిగింది గ్రౌండ్ ఆవరణలో చెల్లాచెదురుగా ఉన్న ఆట వస్తువులను పద్ధతిలో ఏర్పాటు చేస్తూ గ్రౌండ్ లో దోమలు రాకుండా ఉన్న చిన్న చిన్న కలుపు మొక్కల ను తొలగించడం జరిగింది అనంతరం వార్డ్ ఆఫీసర్ స్వర్ణలత గారు మాట్లాడుతూ గ్రౌండ్లో వాకర్స్ చెత్తాచెదారాన్ని తొలగించడం అలాగే వాకింగ్ చేస్తూ పరిసరాలు శుభ్రంగా ఉంచడం పెద్ద సంఖ్యలో ప్రతి ఒక్కరు పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ఇలాగే చేస్తే పరిసరాలు పరిశుభ్రంగా ఉండి అందరూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు..జై శ్రీరామ్ వాకర్స్ సభ్యులు యం కే మల్లేశం మాట్లాడుతూ గ్రౌండ్ ని ఆట స్థలానికి కాకుండా తినుబండారాలు తీసుకువచ్చి గ్రౌండ్ లోనే వేయడం వలన అపరిశుభ్రతగా ఉంటుందని పరిసరాల ప్రజలు తినుబండారాలను గ్రౌండ్ లోకి తీసుకురావద్దని తెలిపారు అనంతరం జై శ్రీరామ్ వాకర్ సభ్యులు మద్దెల రవి మాట్లాడుతూ బాలికల జూనియర్ కళాశాల గ్రౌండ్లో పిల్లలు ఆడుకునే వస్తువులు చాలా విరిగిపోయాయని వాటిని వెంటనే రిపేర్ చేయాలని గ్రౌండ్ ని పర్యవేక్షించడానికి ఎవరూ లేరని ప్రభుత్వం చొరవ తీసుకొని ఒక వాచ్ మెన్ నియమించాలని కోరారు ఈ కార్యక్రమంలో జై శ్రీరామ్ వాకర్స్ సభ్యులు మరియు వాకింగ్ వచ్చినటువంటి సభ్యులుతో పాటు తదితరులు పాల్గొన్నారు

# అవినీతి భయం

## కేసీఆర్,హరీష్ రావుకు

**-జైలుకు వెళ్తామని ఆందోళన కేసీఆర్ హరీష్ రావు ఈటెల రాజేందర్ లో కనిపిస్తున్నాయి**

**-ఈటెల రాజేందర్ హరీష్ రావు రహస్య భేటీ పై ప్రజలకు వివరించాలి**

**-హరీష్ రావు ఇచ్చిన ప్రజెంటేషన్ తో ఒరిగింది ఏమీ లేదు**



**-మామ అల్లుడితోపాటు మరికొందరు జైలుకు వెళ్ళక తప్పదు**

**-కాలేశ్వరం ప్రాజెక్టుతో ప్రజలపై ఆర్థిక భారం వేశారు**

**-ప్రజలు కాదు కదా మిమ్మల్ని ఆ దేవుడు కూడా క్షమించడు**

**-కాలేశ్వరం అవినీతితో బీఆర్ఎస్ పని అయిపోయింది**

**-సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్**

మనప్రజాప్రతినిధి//సిద్ధిపేట, జూన్09:కెసిఆర్ హరీష్ రావులకు 10 సంవత్సరాల బీఆర్ఎస్ అవినీతి పాలనలో వారు చేసిన అవినీతి భయం పట్టుకుంది అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీఆర్ఎస్ నాయకులకు భయం పట్టుకుంది అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై కమిషన్ వేయడంతో అందులో పాలు పంచుకున్న అవినీతిపరులు ఆందోళన పడుతున్నారు అని అన్నారు. లక్షల కోట్లు దుర్వినియోగం చేస్తూ అవినీతికి పాల్పడ్డ నాయకులను అధికారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు అని అన్నారు. ఇన్ని రోజులు ఒకరినొకరు పట్టించుకోకుండా ఉన్న నాయకులు ఈటల రాజేందర్ హరీష్ రావు ల చీకటి భేటీ పై ప్రజలకు వివరించాలి అని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం అవినీతికి పాల్పడలేదని అబద్ధాలను కప్పిపుచ్చుకునేందుకు హరీష్ రావు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో ఒరిగింది ఏమీ లేదు అని అన్నారు. మామ అల్లుడు తో పాటు అందులో అవంతిక పాల్పడ్డ వారందరూ జైలుకు వెళ్ళక తప్పదు అన్నారు. ప్రాణహిత చేవెళ్లతో తక్కువ బడ్జెట్ లో పూర్తయితుండే అని కావాలని కాళేశ్వరం పేరిట డిజైన్ మార్చి లక్షల కోట్లు రాష్ట్రంపై రాష్ట్ర ప్రజలపై ఆర్థిక భారం వేశారు అని అన్నారు. కాలేశ్వరంలో చేసిన అవినీతితో టిఆర్ఎస్ పని రాష్ట్రంలో అయిపోయినట్లే అని వారి దుకాణం మూసుకోవాల్సిందే అని అన్నారు. మీరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు జిమ్మిక్కులు మాయలు చేసిన ప్రజలు నమ్మే స్థితిలో లేరు అని ఉన్నారు. ఇప్పటికైనా చేసిన తప్పు ఒప్పుకొని ప్రజల ముందు అవినీతి వివరాలు వెల్లడిస్తే కొంచెం అయినా నమ్ముతారు అని అన్నారు. లక్షల కోట్లు అవినీతి జరిగిన కాంగ్రెస్ ప్రభుత్వం పై ఇప్పటికీ నోరు జారుతున్నారు అని అన్నారు. ప్రజలకు ఏది మంచో ఏది చెడో అన్ని తెలుసు అని ప్రజలు అన్నీ గమనిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ కార్యదర్శి గాదారి మధు యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్ మైనార్టీ పట్టణ అధ్యక్షులు సలీం. నజ్జు తదితరులు పాల్గొన్నారు


# మానవత్వం చాటుకున్న

## మాజీ ఉపసర్పంచ్

**-మానవత్వం చాటుకున్న నర్సింగరావు**

**-రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించిన మాజీ ఉపసర్పంచ్**


మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్, జూన్09: రోడ్డుకు అడ్డంగా ఉండి ప్రమాదాలకు కారణమౌతున్న చెట్ల పొదలను తొలగించి మానవత్వాన్ని చాటుకున్న కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి పల్లి మాజీ ఉప సర్పంచ్ జలిగమ నర్సింగ్ రావు దుద్దెడ నుంచి అంకిరెడ్డిపల్లి మార్గం మద్యలో గల రోడ్డుకు అడ్డంగా ఇరువైపుల చెట్లు ఏపుగా పెరిగి రోడ్డు మీదికి వచ్చాయి దీంతో వాహనదారులకు , ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. పలు ప్రమాదాలకు కూడా కారణమయ్యాయి. ఇది గమనించిన అంకిరెడ్డిపల్లి కాంగ్రెస్



నాయకులు మాజీ ఉపసర్పంచ్ జాలిగామ నర్సింగ రావు ఆదివారం తన సొంత ఖర్చులతో ట్రాక్టర్ తో వాటిని తొలగించాడు. ఈ ప్రమాదాలకు కారణమౌతున్న చెట్ల పొదలను తొలగించడంతో గ్రామస్తులు ప్రయాణికులు వారిని ప్రశంసించారు. గ్రామ సేవలో ముందుండాలని సూచించారు.

# వార్షికోత్సవ మహోత్సవాలకు

## కత్తి కార్తీకగౌడ్ కు ఆహ్వానం



మనప్రజాప్రతినిధి//దుబ్బాక, జూన్ 09:దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఈ నెల 9 నుంచి 12 వ తారీకు వరకు జరిగే శ్రీ మహంకాళి దేవాలయం తృతీయ వార్షికోత్సవ మహోత్సవాలకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ అక్క ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించిన రెడ్డి సంఘం సభ్యులు.

# అపూర్వ స్పందన బడిబాట కార్యక్రమానికి



నేరేడుచర్ల//మనప్రజాప్రతినిధి, జూన్09 :ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి అపూర్వ స్పందన రావడం ఆనందదాయకమని పీఎంశ్రీ జిల్లాపరిషత్ఉన్నతపాఠశాల నేరేడుచర్ల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అన్నారు. నేరేడుచర్ల ఆవాస ప్రాంతాల్లో ఉపాధ్యాయులతో కలిసి నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో అన్ని వర్గాలప్రజలనుండి స్పందన బాగుందని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ఆసక్తి కనబరుస్తుండడం శుభపరిణామమన్నారు.సుశిక్షితులైన ఉపాధ్యాయబోధన, ఒత్తిడిలేనివిద్యతోపాటు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులనుకోరుతూ విద్యార్థిసర్వతోముఖాభివృద్ధికి దోహదపడుఅంశాలు పాఠశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను పొందుపరిచిప్రచురించిన కరపత్రాలను ఇంటింటికివెళ్లి తల్లిదండ్రులకుఅందించి అవగాహన కల్పిస్తున్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి వీరబాబు రషీద్ ఖాన్ ఆర్ శౌరి ఎన్ నరసింహారావు వై జానయ్య తదితరులు పాల్గొన్నారు

# సమాజ సేవ కై పూర్వ విద్యార్థుల నూతన సొసైటీ




నేరేడుచర్ల( మనప్రజాప్రతినిధి దిన పత్రిక ):వికాస్ జూనియర్ కళాశాల 93-95 పూర్వ విద్యార్థుల ఏర్పాటు చేసుకున్న వికాసియన్స్ రూరల్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ సొసైటీ ప్రారంభోత్సవ సమావేశం నిర్వహించుకోవడం జరిగింది ఈ సమావేశంలో సమాజ సేవకై ప్రతి సంవత్సరం మూడు నెలలకు ఒక హెల్త్ క్యాంపు చొప్పున సంవత్సరంలో నాలుగు క్యాంపులు కండక్ట్ చేస్తూ అదే విధంగా విద్యారంగంలో అవసరమైన మేరకు పేద విద్యార్థులకు తమ వంతు సహాయం అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు నెలవారి సభ్యత్వ రుసుముతో నిధులను ఏర్పాటు చేసుకుంటున్నారు ఇట్టి సొసైటీకి వికాస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ ఆధ్వర్యంలో డాక్టర్ కరుణాకర్ సొసైటీ అధ్యక్షుడుగా గంధం జానయ్య జనరల్ సెక్రటరీగా వెంగళరావు కోశాధికారిగా నూతన కమిటీ ని ఏర్పాటు చేసుకొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతానికి కృషి



-పేద ప్రజలకు వైద్య సేవలు విస్తృతపరచాలి..
-సిబ్బంది సమయపాలనపై సీసీటీవీ కెమెరాల ద్వారా మానిటరింగ్
-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మనప్రజాప్రతినిధి మెదక్ జున్ 08: రామాయంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా పరిశీలించారు. నాణ్యమైన వైద్య సేవలకు నిలయాలని మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులు తార్కానాలుగా నిలుస్తాయని కలెక్టర్ తెలిపారు. ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా రామాయంపేట మండలంలో విస్తృతంగా పర్యటించి కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఆసుపత్రి డాక్టర్లు, అధికారులతో కలియతిరిగి అందుతున్న వైద్య సేవల గురించి రోగులను నేరుగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారానే సాధ్యపడుతుందన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిబ్బంది హాజరు పట్టికలు, మందుల నిల్వల రిజిస్టర్, ఓపి రిజిస్టర్ , సీజనల్ వ్యాధులపై రక్త నమూనాల సేకరణ సంబంధిత రిజిస్టర్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి వైద్య సేవలపై ఆసుపత్రి సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, అవసరమగు మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# నోటిఫికేషన్లు విడుదల చేయాలి



-బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

నారాయణపేట//మనప్రజాప్రతినిధి దినపత్రిక ) :ఉద్యోగ నోటిఫికేషన్లు వెంటనే విడుదల చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఆదివారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీసీ కార్యాలయం బొమ్మగాని ధర్మభిక్షం భవన్ లో సూర్యాపేట బీసీ హక్కుల సాధన సమితి జిల్లాకమిటీ సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తూ... 9 సంవత్సరాల కిందట సూర్యాపేట జిల్లా కొత్తగా ఏర్పడిందని దాంతోపాటు రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు నూతన మండలాలు నూతన గ్రామ పంచాయతీలు అవతరించాయని కానీ అందుకు తగ్గ సిబ్బంది లేక ప్రజలకు మెరుగైన సేవలు అందడం లేదని దాదాపు అన్నిచోట్ల ఇన్చార్జి ఇలా పరిపాలన మాత్రమే కొనసాగుతుందని ముఖ్యంగా విద్యాశాఖలో ఎంఈఓల కొరత తీవ్రంగా ఉన్నదని, నూతన పోలీస్ స్టేషన్లు ఏర్పడ్డాయని కానీ తగినంత సిబ్బంది లేదని ట్రాఫిక్ కానిస్టేబుల్ కొరత ఉన్నదని, కొత్త జిల్లాలో మహిళా పోలీస్ స్టేషన్ లేదని ఎన్నో సందర్భాల్లో మహిళా పోలీస్ స్టేషన్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని విద్యుత్తు శాఖ పరిస్థితి కూడా అంత%శీ%త మాత్రం గానే ఉన్నదని ఒక ఏఈ రెండు మండలాలకు బాధ్యత వహిస్తున్న పరిస్థితి సూర్యాపేట జిల్లాలో ఉన్నదని, కాబట్టి ప్రభుత్వం జిల్లాలో ఉన్న ఉద్యోగ ఖాళీలను అన్నింటినీ భర్తీ చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక చొరవ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మంది నిరుద్యోగ యువత ప్రభుత్వ%శీ% ప్రకటించే ఉద్యోగ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారని గత శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలలో భాగంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రకటించిందని కానీ ఇంతవరకు అతీగతీ లేకుండా పోయిందని తెలంగాణ వ్యాప్తంగా ఆయా జిల్లాల్లో ఆయా మండలాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను లెక్కించి తక్షణమే భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టాలని నేటి యువతరాన్ని డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా భర్తీ చేస్తే ఎలాంటి అవినీతికి తావు లేకుండా పోతుందని ఆయన అన్నారు. సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు దంతాల రాంబాబు అధ్యక్షుల వహించగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యల్లబోయిన సింహాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య జిల్లా గౌరవాధ్యక్షుడు చిలక రాజు శ్రీను జిల్లా సహాయ కార్యదర్శి కొమరాజు వెంకట్ జిల్లా ఉపాధ్యక్షుడుసిరాపురపు శ్రీనివాసరావు, అనంతుల రాము బత్తిని శ్రీనివాస్ గౌడ్ తాడేపల్లి తిరుమలరావు దుగ్గేబోయిన అంజయ్య ఉన్నారు.

# గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాటానికి సిద్ధం




మనప్రజాప్రతినిధి//మేడ్చల్, జూన్09 :-భారతీయ గిరిజన సంఘం గిరిజన హక్కులకై గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాటానికి సిద్ధం హైదరాబాద్లో భారతీయ గిరిజన సంఘం మరియు భారతీయ గిరిజన ఉద్యోగుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో పోస్టర్ మరియు బ్రోచర్ను గౌరవనీయులు బిచ్చ బావోజి విడుదల చేశారు. ఈ కార్యక్రమం గిరిజన హక్కుల సాధన దిశగా చేపట్టిన కీలక ఘట్టంగా నిలిచింది.ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు కృష్ణా నాయక్ మాట్లాడుతూ,భారతదేశవ్యాప్తంగా గిరిజనులను ఒకే వేదికపైకి తీసుకురావడమే మా లక్ష్యం. వారి హక్కుల కోసం నిరంతరం పోరాడతాం. గిరిజన గొంతుకను గల్లీ నుంచి ఢిల్లీ వరకు వినిపించే విధంగా సంఘం కార్యాచరణను ముందుకు తీసుకెళ్తోంది అని అన్నారు.సంఘ న్యాయ సలహాదారులు రవి రాజ్ రాథోడ్ మాట్లాడుతూ, “గిరిజనుల కోసం మేము ముందుండి పోరాడతాం. ప్రతి గిరిజనుని హక్కులు, ఉద్యోగ భద్రత, జీవన ప్రమాణాలు రక్షించేందుకు మన ఉద్యమం కొనసాగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి రాజయ్య నాయక్, సలహాదారులు రాజేందర్ నాయక్, కార్యాలయ నిర్వహణ అధ్యక్షులు రవి నాయక్, ఉపాధ్యక్షులు సేవాలాల్ బావజీ, న్యాయ సలహాదారులు మురళి నాయక్, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ బీబీ సింగ్, శ్రీశైలం నాయక్, మల్లేష్ నాయక్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.గిరిజనుల సంక్షేమానికి అంకితమైన ఈ సంఘం, త్వరలో మరిన్ని కార్యక్రమాలను చేపట్టి, న్యాయ, ఆర్థిక, సాంస్కృతిక హక్కుల సాధనలో ముందుండి నడిచేలా కార్యాచరణ రూపురేఖలు రూపొందిస్తోంది.

# కఠిన చర్యలు మద్యం సేవించి వాహనాలు నడిపితే



-ముగ్గురుపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు..
-ఎస్సై శంకర్

మనప్రజాప్రతినిధి//మెదక్ జున్ 09: అల్లాదుర్గం : నిబంధనలకు విరుద్ధంగా. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై శంకర్ హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రమైన అల్లదుర్గంలోని ఐబి చౌరస్తాలో వాహనదారులకు బ్రీత్ అనలైజర్ తో ఆల్కహాల్ స్థాయిలను పరీక్షించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శంకర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వాహనదారులకు అవగాహన కల్పించారు . రోడ్డు ప్రమాదాలను నివారణకు పోలీస్ శాఖ ఎన్నో చర్యలు చేపడుతున్న. రాంగ్ రూట్, నిర్లక్ష్య డ్రైవింగ్ తో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. మైనర్లకు తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు ఇచ్చి రోడ్డుపైకి పంపిస్తే జరిమానుతోపాటు, కేసులు నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 20 మంది.వాహనదారులకు జరిమానా విధించారు కార్యక్రమంలో ఏఎస్ఐ గాలయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం



మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగావం: –బచ్చన్నపేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్లు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న నూకల బాల్ రెడ్డి,బచ్చన్నపేట మండల కేంద్రంలో అల్వాల నర్సింగ రావు మరియు అల్వాల రాజులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా భూమి పూజ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, పాల్గొని కొబ్బరికాయ కొట్టారు అనంతరం లబ్ధిదారులు అల్వాల నర్సింగరావు మరియు రాజు దంపతులు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో వారికి ఇళ్లు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని ఇందిరమ్మ ఇల్లులు,రేషన్ కార్డులు, రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళకు ఉచిత బస్సు, ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు అవుతున్న హామీలు, పథకాలని, అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలోకి దూసుకు వెళ్తుందని అన్నారు,ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బర్త్డే వేడుకలు ఘనంగా



సదాశివపేట జూన్ 8( ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక) :– సూరారం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం పెద్దలు కలిసి రిపోర్టర్ సదాశివపేట మండల్ నవీన్ కుమార్ బర్త్డే సెలబ్రేషన్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల సురారం గ్రామంలో బర్త్డే సెలబ్రేషన్ అంబేద్కర్ యువజన సంఘ పెద్ద నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం పెద్దలు మాట్లాడుతూ మాకు ఎల్లప్పుడు తోడుండే ఆపద వచ్చిన ఏ కార్యక్రమం అయినా ముందుండి మాతోపాటు ఏ సమస్య అయినా మాతోని మాట్లాడి నడిపిస్తాడు ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ప్రవీణ్ కుమార్ ధనరాజ్ ఎస్సీ కాలనీ వార్డ్ మెంబర్ శ్రీనివాస్ మచ్చేందర్ ఫీల్డ్ అసిస్టెంట్ రాజు శ్రీనివాస్ ప్రశాంత్ మహేందర్ నాగరాజ్ అశోక్ టేకూరి రాజు నవాజ్ పవన్ నాని జస్వంత్ చిన్న అంబేద్కర్ సంఘ పెద్దలు బర్త్డే సెలబ్రేషన్ నిర్వహించారు

# బట్టల షాప్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే






మనప్రజాప్రతినిధి//మెదక్ జున్ 08: మెదక్ పట్టణ నివాసి రవికిరణ్ గౌడ్ సంగారెడ్డి జిల్లా బీరంగూడలో ఏర్పాటుచేసిన మురుగన్ కలెక్షన్స్ బట్టల షాపును ఆదివారం రోజు మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే. యం. పద్మ దేవేందర్ రెడ్డి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం. మహిపాల్ రెడ్డి, మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ కలసి ప్రారంభించారు. అనంతరం మురుగన్ కలెక్షన్స్ నిర్వాహకులు రవి కిరణ్ గౌడ్ పద్మ దేవేందర్ రెడ్డి, గూడెం. మహిపాల్ రెడ్డి ని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ పట్టణ కొకన్వీనర్ గడ్డమీది.కృష్ణ గౌడ్, మెదక్ మండలం పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అశోక్ ధైర్యం చెప్పిన వంగ రాజేశ్వర్ రెడ్డి



మనప్రజాప్రతినిధి//సిద్దిపేట రూరల్:సిద్దిపేట రూరల్ మండలం పెద్దలింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బోయిని అశోక్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు తీవ్ర గాయాల తో పీపుల్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు ఇట్టి విషయం తెలుసుకున్నా వంగ రాజేశ్వర్ రెడ్డి వారి కుటుంబానికి హాస్పిటల్ కి వెళ్ళి మనో ధైర్యం చెప్పారు. పీపుల్స్ హాస్పిటల్, సిద్దిపేట

# సిద్దిపేట జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు ని పరమర్శించిన వంగ రాజేశ్వర్ రెడ్డి






సిద్దిపేట//మనప్రజాప్రతినిధి :బీజేపీ సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి తండ్రి మల్లారెడ్డి ఇటీవలే అనారోగ్యంతో మరణించారు ఇట్టి విషయం తెలుసుకున్నా వంగ రాజేశ్వర్ రెడ్డి మోహన్ రెడ్డి ని మరియు వారి కుటుంబాన్ని పరామర్శించి మల్లారెడ్డి చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.

# ఏకగ్రీవంగా ఎన్నిక



మనప్రజాప్రతినిధి//దుబ్బాక :జాతీయ చైర్మన్ మరియు రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి , ఆదేశాల మేరకు జాతీయ మానవ హక్కుల కమిటీ సంగారెడ్డి జిల్లా చైర్మన్ వినయ్ పవార్ ఆధ్వర్యంలో సంగారెడ్డి మండలంలో జిల్లా సహాయ కార్యదర్శి గా చంద్రమోహన్ నో మరియు సదాశివపేట మండల్ చైర్మన్ గా శేరిగూడెం. శ్రీనివాస్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ వినయ్ పవార్ , జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేందర్ ఎన్ ఎచ్ ఆర్ సి గురించి మాట్లాడడం జరిగింది అవినీతి అక్రమాలను వెలికితీసి న్యాయస్థానాల ద్వారా అరికట్టడం ప్రతి నిరుపేద సమస్యలకు న్యాయ సలహా సేవలు అందివ్వడం , ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం, విద్య వైద్యంలో ఉన్న లోపాలు గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే ప్రమాణాలు మెరుగుపరుచుటకు కృషి చేయడం , మానవ హక్కుల ఉలంగనను నిరోధించడం , ప్రభుత్వ ప్రజా ఆస్తుల కాపాడడం ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడడం ప్రభుత్వ కార్యాలయంలో అవినీతి అసమర్ధ అధికారులను ఆధారాలతో నిరూపించి సమాజంలో దోషులుగా చెప్పడం అవినీతి ఆక్రమణలపై రాజులేని పోరాటం లీగల్ ప్రొసీజర్ తో పనిచేయడం భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోని ప్రజా సమస్యలపై ప్రభుత్వాలకు వారదగా. ఉంటూ వినతులు విజ్ఞాపులు చేయడం ఎన్ ఎచ్ ఆర్ సి అంటే రాజకీయ పార్టీలకు , ఎలాంటి ఇతరుల సంస్థలకు అనుబంధం కాదు. సంబంధం లేదు మానవ హక్కులను కాపాడడం , మానవ సంబంధాలు మెరుగుపరచటం మానవత్వాన్ని పెంచడం వంటి ఏజెండాతో ముందుకు పోవడం ఈ మన సమస్త ప్రధాన ఉద్దేశం అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేందర్, నాల్కల్ మండల చైర్మన్ రాజనర్సింహ , సామి, సురేష్ స్వామి , ఎండి పాషా , పాల్గొనడం జరిగింది